# పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక రూపొందించాలి

- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం..వరద ఉధృతి తగ్గిన వెంటనే రంగంలోకి దిగాలి
- వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది: సీఎం రేవంత్ రెడ్డి
- వరదల్లో చిక్కుకొని మృతిచెందిన వారికి, పంటలు నష్టపోయిన రైతులకు సహాయం
- మెదక్ ఎస్పీ కార్యాలయంలో వర్షాలు-వరదలపై సమీక్ష నిర్వహించిన సీఎం

**మెదక్-నవభూమిబ్యూరో:** వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన వర్షాలు-వరదలు సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయా లని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని హామీనిచ్చారు. ఇక, ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆందుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం నేడు పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.

# భారీ వర్షాలకు కూలిపోయిన ఇళ్లు కట్టిస్తాం

- నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: పొంగులేటి
- మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కేవలం గంట వ్యవధిలో
- 700 మిల్లీ మీటర్ల వర్షపాతం..నిండిన నీటి వనరులు
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు
- రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** వర్షాల కారణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కూలిపోయిన ఇళ్లను తిరిగి కట్టిస్తామని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామన్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కేవలం గంట వ్యవధిలో 700 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని, దీనివల్ల నీటివనరులు పూర్తిగా నిండిపోయి వరద నీరు ఉధృతంగా ప్రవహించిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడించారు.

సిరిసిల్ల జిల్లా నర్మల గ్రామం వద్ద బుధవారం మానేరు వరదల్లో చిక్కుకుపోయిన ఐదుగురిని హెలికాప్టర్ ద్వారా రక్షించినట్లు వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాలకు అత్యవసర ఖర్చుల నిమిత్తం వారం క్రితమే ప్రభుత్వం జిల్లాకు రూ.కోటి విడుదల చేసిందన్నారు. భారీగా నష్టపోయిన జిల్లాలకు అదనపు నిధులు ఇస్తామని తెలిపారు. వరద ప్రభావిత గ్రామాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే.. బీఆర్ఎస్ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడటం సరికాదన్నారు.

## ప్రజలకు తక్షణ వైద్య సాయం అందాలి: దామోదర

**హైదరాబాద్:** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారోగ్యానికి ఇబ్బంది తలెత్తకుండా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు (డీఎం అండ్ హెచ్ఓ) అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రజలకు తక్షణ వైద్య సాయం అందాలని, ఇందుకు వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. వరద ప్రభావిత జిల్లాల డీఎం అండ్ హెచ్ఓలతో మంత్రి దామోదర రాజనర్సింహ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు అధికంగా కురుస్తున్న మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి, రాజన్నసిరిసిల్ల, సిద్దిపేటతోపాటు ఇతర జిల్లాల వైద్య ఆరోగ్య శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేశించారు.




నవభూమి హైదరాబాద్

29 ఆగస్టు,2025 శుక్రవారం|పేజీలు:10

www.epaper.navabhoomi.in


# అడ్డగోలుగా చెట్ల నరికివేత..

- అనుమతుల్లేకుండా చెట్ల నరికివేత.. కఠిన చర్యలకు అటవీ శాఖ సిద్ధం
- రూ.5 లక్షల కాంపౌండింగ్ ఫీజు వసూలు చేసిన అటవీ శాఖ
- ఉల్లంఘనలపై వివరణ ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు: హెచ్చరిక



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 27 :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, దూలపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కూకట్‌పల్లిలో పచ్చదనంపై వేటు వేసిన రెండు రియల్ ఎస్టేట్ సంస్థలకు అటవీ శాఖ షాక్ ఇచ్చింది. పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి, అనుమతులు లేకుం డా చెట్లను నరికివేసి, స్థలాలను క్లియర్ చేసినందుకు గాను సైబర్ సిటీ ఎడ్జ్, హానర్ హోమ్స్ (జి ఓ సి ఎల్) సంస్థలకు ఫారెస్ట్ శాఖ నోటీసులు జారీ చేసింది. ఈ చర్యతో స్థానికంగా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు నిర్వహిస్తున్న ఇతర కంపెనీలు కూడా అప్రమత్తమయ్యాయి. అసలు ఏం జరిగింది ? దూలపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం. లక్ష్మణ్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు కూకట్‌పల్లిలోని ఐడీఎల్ రోడ్‌లో ఉన్న సైబర్ సిటీ ఎడ్జ్, హానర్ హోమ్స్ ప్రాజెక్టులలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుం డా భారీగా చెట్లను నరికివేసి, భూమిని చదును చేసినట్లు గుర్తించారు. ఇది పర్యావరణ చట్టాల ఉల్లంఘన కిందకు వస్తుందని అటవీ శాఖ నిర్ధారించింది. చట్టాల ఉల్లంఘనపై ఫారెస్ట్ శాఖ సీరియస్ అటవీ శాఖ రెండు కంపెనీలకు నోటీసులు పంపింది. పర్యావరణ చట్టాల ప్రకారం అటవీ ప్రదేశాలలో ముందస్తు అనుమతులు లేకుండా చెట్లను నరికి వేయడం చట్ట విరుద్ధమని నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ రెండు కంపెనీలు వాల్టా చట్టం 2002, పర్యావరణ సంరక్షణ చట్టం 1986, జీవ వైవిధ్య చట్టం 2002, వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972, తెలంగాణ అటవీ చట్టం 1967 నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాయని ఫారెస్ట్ శాఖ పేర్కొంది. నోటీసులు అందుకున్న ఏడు రోజుల్లోగా ఈ ఉల్లంఘనలపై వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ గట్టిగా హెచ్చరించింది. ఈ నోటీసుల కాపీలను జిల్లా అటవీ అధికారి, సూరారం ఫారెస్ట్ సబ్ డివిజన్‌కు కూడా పంపించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ఇలాంటి కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఇది రియల్ ఎస్టేట్ రంగంలో అనుమతులు లేకుండా వ్యవహరించే వారికి ఒక గట్టి హెచ్చరికగా మారింది. ఐదు లక్షలు కాంపౌండింగ్ ఫీజ్ వసూలు చేసిన అటవీ శాఖ... నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకుంటోంది. పర్యావరణ చట్టాలను ఉల్లంఘించినందుకు గాను భారీ జరిమానాలు వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలో జమ చేసింది. కూకట్‌పల్లి ట్రెజరీలో దీనికి సంబంధించిన రికార్డులు నమోదయ్యాయి.

కాగా అటవీ శాఖ అధికారులు జూలై నెలలో పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడినవారి నుంచి కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశారు. అందులో భాగంగా రెండు చెల్లింపుల ద్వారా మొత్తం రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) అటవీ శాఖ ఖాతాలో జమ అయ్యాయి. ఈ మొత్తం ఆన్‌లైన్ బదిలీ ద్వారా నేరుగా ప్రభుత్వ ఖజానాకు చేరినట్లు ట్రెజరీ అధికారులు ధృవీకరించారు. ఈ చెల్లింపులను ఫారెస్ట్రీ అండ్ వైల్డ్ లైఫ్ ఇతర రసీదులు కాంపౌండింగ్ ఫీజులు వసూలు చేసిందన్నారు. అయితే ఇలాంటి చర్యలు రియల్ ఎస్టేట్, ఇతర రంగాలలో నిబంధనలు పాటించని వారికి ఒక గట్టి హెచ్చరిక పంపినప్పటికీ... ఇచ్చిన నోటీసుల పై అటవీ శాఖ తో పాటు సదరు కంపెనీ నిర్వాహకులు మిగతా వ్యవహారాలలో ఏం స్పందిస్తారనేది చూడాల్సి ఉంది.

## వివేకానంద నగర్ డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సుమిత్ర నగర్ కనకదుర్గమ్మ గుడి, గాంధీ హైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వడ్డేపల్లి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీరామ యూత్ అసోసియేషన్ సుమిత్ర నగర్, కూకట్పల్లి రామాలయం గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుని ప్రతిష్టలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావులు పాల్గొన్నారు. స్థానికులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుని ఆశీర్వాదాలు పొందారు.

## సీఎం సహాయనిధి నుంచి మహిళకు రూ.4 లక్షలు అందజేసిన బండి రమేష్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీకి చెందిన రాసమల్ల అనసూయ(69) అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆమెకు స్టంట్, ఐవీఎల్ బెలూన్ సర్జరీ చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆమె కుమారుడు రాజేందర్ సహాయం కోసం కూకట్పల్లి కాంగ్రెస్ నేత గొట్టుముక్కల వెంకటేశ్వరరావును సంప్రదించారు. ఆయన సూచనల మేరకు స్థానిక నాయకుడు బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో అనసూయ చికిత్స కోసం 4 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ మొత్తానికి సంబంధించిన లెటర్‌ను కూకట్పల్లి హేమదుర్గ భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ బాధితురాలి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్‌రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాసమల్ల కుటుంబం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్, వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపింది.



జీడిమెట్ల వెన్నెలగడ్ చెరువు వద్ద కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ తో నరసింహంతో భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ఆకులు సతీష్ తదితరులు, నవభూమి/, కుత్బుల్లాపూర్,

## మూసాపేటలో వైభవంగా వరసిద్ధి వినాయక కళ్యాణం

■ ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్‌లో గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. చిన్నారావు లక్ష్మీపేట్, సప్పిడి భాస్కర్‌రావు సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. తెలంగాణ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కూకట్పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి, ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు తదితర ప్రజాప్రతినిధులు హాజరై గణనాథుని ఆశీర్వాదాలు అందుకున్నారు. అలాగే కూకట్పల్లి అసెంబ్లీ అభ్యర్థులు బి. సంజీవరావు, మేకల మైకేల్, కృష్ణరాజ్‌పుత్, మాకదూమ్ బాయ్, తూము సంతోష్‌రావు, నయీమ్ భాయ్ తో పాటు మూసాపేట డివిజన్ నాయకులు, స్థానిక భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టించడం వల్ల ప్రకృతి పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు సందేశం అందుతుందని పేర్కొన్నారు.

## తులసి వనం అపార్ట్మెంట్స్‌లో వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

■ ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రటరీ శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో పిల్లల కళాప్రదర్శనలతో సందడిగా తులసి వనం ఉత్సవాలు

■ ప్రత్యేక పూజలో పాల్గొన్న తులసి వనం నివాసితుల కుటుంబ సభ్యులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** స్థానిక 124వ డివిజన్‌లోని తులసి వనం అపార్ట్మెంట్స్‌లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా తులసివనం ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రటరీ శిరీష సత్తూర్ జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మికపరంగానే కాకుండా, సాంస్కృతికపరంగానూ ఎంతో ప్రాధాన్యం కలిగినవని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి పారవశ్యంతో గణనాథుని పూజిస్తూ, పిల్లలలో సాంప్రదాయ విలువలు, సాంస్కృతిక చైతన్యం పెంపొందేలా ఉత్సవాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పురాణకథల ఆధారంగా నాటికలు, సంగీతం, భరతనాట్యం వంటి కళా ప్రదర్శనలు కొత్త తరానికి సాంస్కృతిక వారసత్వాన్ని చేరువ చేస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తిగీతాలు, నృత్యాలు, నాటికలతో వేదిక సందడి చేసింది. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు గణపతికి పూజలు చేసి, ప్రసాదం స్వీకరించారు. సాంప్రదాయ వైభవం, పర్యావరణ హితం, సాంస్కృతిక విలువలు కలగలిపిన ఈ ఉత్సవాలతో తులసి వనం అపార్ట్మెంట్స్ ప్రాంతమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈశ్వర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ అశోక్ చక్రవర్తి, గణేష్ కమిటీ చైర్మన్ డివిఎస్ రాజు, పి.ఎస్.ఎన్.రావు, కావలీ శ్రీనివాస్, రాజేశ్వర్, కిషోర్, హరికిషోర్, సాయికుమార్, ఎల్లాజీ, శంకర్, కిరణ్, నరేష్ ముత్తిరెడ్డి, మమత, అనిత, రజిని, విజయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటి ప్రవాహ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

■ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

■ గాజుల రామారం డివిజన్‌లోని ఆదర్శ్ నగర్‌లో వరద నీటి ప్రవాహ సమస్యను పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28:**(నవభూమి ప్రతినిధి)గాజుల రామారం డివిజన్ ఆదర్శ్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరినట్లు స్థానిక కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కాలనీని సందర్శించి వరద నీటి ప్రవాహ సమస్యను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి వరద నీటి ప్రవాహంతో పాటు మురుగునీటి సమస్యను పరిష్కరించామని, ఎత్తయిన కాలనీల నుంచి వస్తున్న వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి నీరు చేరడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎస్ఎన్డిపి క్రింద ఇప్పటికే అనేక నాలాలను అభివృద్ధి చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా వర్షపునీటిసమస్యనుపరిష్కరించేందుకు పనిచేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన వర్షపు నీటి ప్రవాహ సమస్యను పరిష్కరించాలని, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సులముల గోపాల్, ప్రధాన కార్యదర్శి కె.సాగర్ రావు, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, సలహాదారు దయాకర్, కాలనీ వాసులు కృష్ణ, వి.గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, చిన్నా చౌదరి, చందు సుంకరి, నవీన్, శివా నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రాహ యాత్రకై సౌదీ అరేబియా వెళ్లిన ముజీబ్: పవిత్రమైన కాబా స్థలంలో ప్రార్థన

### యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్‌యుమ్ హుస్సేని (ముజీబ్) తన కుటుంబ సభ్యులతో



ఖైరతాబాద్ ఆగస్టు 28 (నవభూమి ప్రతినిధి):–ఈనెల 26వ తేదిన టిఎన్జిఓస్ యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.యుమ్. హుస్సేని (ముజీబ్) తన కుటుంబ సభ్యులతో పవిత్ర మాసం లో ఉమ్రాహ యాత్ర కై సౌదీ అరేబియా వెళ్లరు. పవిత్రమైన కాబా ప్రార్ధన స్థలంలో ముజీబ్ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు, నాయకులు, ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని మనసారా అల్లాహ్ ని ప్రార్థించారు. సకాలంలో వర్షాలు పడుతున్నందుకు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఉద్యోగుల కోరికలు అన్ని అతి త్వరలో నెరవేర్చాలని అల్లా అని కోరుకున్నారు. టీ.ఎన్.జి.ఓస్. యూనియన్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘం నేతలు, 33 జిల్లాల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని,భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళాలని మనసారా అల్లాను ప్రార్థించినట్లు మీడియా ప్రతినిధులకు తెలియ చేశారు.

# వైభవంగా భరత్‌నగర్ కాలనీలో వినాయక పూజలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29 : కూకట్పల్లి భరత్‌నగర్ కాలనీ హరిహరక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు టి. కృష్ణసూరి వినాయక పూజా కార్యక్రమాలను నిర్వహించి వినాయక వ్రతకథ ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించామని నాగిరెడ్డి తెలిపారు.

# గణనాదున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ – ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)నియోజక వర్గం పరిధిలో చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ లో వినాయక చవితిసందర్భంగా వినాయక మండపాన్ని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గారులి ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శివ శెట్టి, శ్రీనివాస్, కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు



# గణపతి పూజలో ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,మాజీ స్పీకర్



కుత్బుల్లాపూర్ – ఆగస్టు 28(నవభూమి ప్రతినిధి)వినాయక చవితి ఉత్సవాల భాగంగా శంభీపూర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణా రావుతో కలిసి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని వేడుకున్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.గణపతి పూజలో పాల్గొన్న శాసన మండలి సభ్యులుఈరోజు వినాయక చవితి



సందర్భంగాశంభీపూర్కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి గారితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని కోరుకుంటూ.. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

### విద్యుత్ పోరాట అమరవీరులకు

# సిపిఎం జిల్లా నాయకుల నివాళులు

కుత్బుల్లాపూర్– ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ ప్రగతి నగర్ లో విద్యుత్ పోరాట అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరులకు పూలమాలతో నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటరామయ్య, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ సంస్కరణ పేరిట ప్రజలపై విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడం జరిగింది. దానికి వ్యతిరేకంగా దీర్ఘకాలం పోరాటంతో పాటు బషీర్బాగ్లో చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా అతి కిరాతకంగా లాటిఛార్జి కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టన పెట్టుకోవడమే కాకుండా అనేక మందినికిగాయాలకుకారణమయ్యారు,దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం విద్యుత్ సంస్కరణకు వ్యతిరేకంగా ప్రపంచ బ్యాంకుకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటం.ఆనాడు అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఆనాడు పాలకులు దేశ సంపదను



కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేయడం కొరకు, పోరాటాలను నిర్వీర్యపరిచేందుకు మతతత్వాన్ని జోడించి జెమిలిగా కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నదని అన్నారు దానికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగభూషణ్,.బాలపేరు,రవి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై తనిఖీలు

- శేరిలింగంపల్లిలో పలు చెరువుల పరిశీలన
- డెంగ్యూ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి
- ఆదేశించిన జోనల్ కమీషనర్ హేమంత్ బోరడే



శేరిలింగంపల్లి ప్రతినిధి–నవభూమి, ఆగస్టు 28: గణేష నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను తక్షణమే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేసి పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల స్థితిగతులను, చెరువులను పరిశీలించారు. సెప్టెంబర్ 7వ తేదీ వరకు కొనసాగే గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా జోనల్ కమిషనర్ దుర్గం చెరువు, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల



చెరువులను పరిశీలించారు. సాకి చెరువు వద్ద గల బేబీ పాండ్ ను గణేష్ నిమజ్జనం కొరకు సిద్ధం చేయాలని చెప్పారు. గంగారం పెద్ద చెరువు చుట్టుపక్కల నివాసిత ప్రాంతాల్లో డెంగ్యూ కేసులను గుర్తించడం జరిగిందని, నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగం అధికారులను ఆదేశించారు. గంగారం చెరువులో పేరుకుపోయిన బురదను యుద్ధప్రాతిపదికన తొలగించాలని, చెరువు నుండి తీసిన గుర్రపు డెక్క తదితర వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని, వారంలోగా పని పూర్తి కావాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. డార్క్ స్పాట్స్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా విగ్రహాల ఊరేగింపు కొనసాగే రహదారులు సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, రోడ్లపై గుంతలు లేకుండా వెంటనే పూడ్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనం ఊరేగింపు కొనసాగే చోట్ల బిటి రోడ్లపై డిడిఎం లేయర్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో జోనల్ కమిషనర్ హేమంత్ బోరడేతో పాటు శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గణనాథుడి కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ లోని మిథిలా నగర్ లో "మిథిలా సేవా సంఘ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారువిఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై సంతోషంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మిథిలా సేవా సంఘ్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాచ్ పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యను పరిష్కరిస్తా: అడిషనల్ కలెక్టర్ విజయేంద్రరెడ్డి



**మేడ్చల్(నవభూమిబ్యూరో)** :జిల్లా అడిషనల్ కలెక్టర్ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20, 21, 22, 23 డివిజన్లలో శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ స్మశాన వాటిక కొరకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి అతిత్వరలో వారి సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్ – ఆగస్టు 28బీ(నవభూమి ప్రతినిధి)**వినాయక చవితి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్నివహించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు.

# తెలంగాణ ఆహార పరిశ్రమకు ప్రోత్సాహం: ఘనంగా హైబిజ్ టీవీ ఫుడ్ అవార్డ్స్

- అభినందనలు తెలిపిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, 28 ఆగస్టు (నవభూమి)**: హైబిజ్ టీవీ ఫుడ్ అవార్డ్స్ 4వ ఎడిషన్ ఆగస్టు 26న హైదరాబాద్లోని హెచ్ఐసీసీ నోవాటెల్లో అట్టహాసంగా నిర్వహించబడింది. తెలంగాణ ఆహార పరిశ్రమ అభివృద్ధికి, ప్రతిభావంతులైన ఫుడ్ ఎంటర్ప్రెన్యూర్స్ను ప్రోత్సహించడానికి ఈ అవార్డ్స్ వేదికగా నిలిచాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వర్చువల్గా పాల్గొన్నారు. హైబిజ్ టీవీ ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ, "తెలంగాణ సంస్కృతి, ఆహార వైవిధ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి, పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ఇలాంటి వేదికలు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫుడ్ ఇండస్ట్రీలో విశేష కృషి చేసిన ముగ్గురు ప్రముఖులకు లెజెండ్ పురస్కారాలు ప్రదానం చేశారు. ఓమ్రీస్ సంస్థ నుండి రవికుమార్, వివాహ భోజనంబు నుండి వెంకట రామరాజు, సింప్లీ సౌత్ నుండి షెఫ్ చలపతి రావులు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు. అదనంగా,



ఫుడ్ ఇండస్ట్రీలోని పలు విభాగాల్లో మరో 50 మందికి పైగా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా టిజిటిడిసీ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరయ్యారు. సెలబ్రిటీ అతిథిగా మిస్ యూనివర్స్ తెలంగాణ కష్వీ పాల్గొనగా, జెమినీ ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. హైబిజ్ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజ్ గోపాల్, హైబిజ్ టీవీ ఎల్ఎల్పి తెలుగు నౌ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జె. సంధ్యారాణి తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహేంద్ర యునివర్సిటీని ప్రభుత్వం సీల్ చేయాలి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్

- యునివర్సిటీలో డ్రగ్స్ అమ్మకాలపై మండిపడ్డ విద్యార్థి సంఘాలు




**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)**దుండిగల్ మునిసిపల్ పరిధి బహదూర్ పల్లి లో టెక్ మహీంద్రా యూనివర్సిటీ ముందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అధ్వర్యం లో నిరసన. యూనివర్సిటీ లో డ్రగ్స్ అమ్మకాలు పై మండి పడ్డ విద్యార్థి సంఘాల నాయకులు.భారీగా మోహరించిన పోలీసులు. రెండు రోజుల క్రితం నార్కోటిక్ పోలీసులు దాడులు చేయడంతో నలుగురు విద్యార్థులు డ్రగ్స్. పాజిటివ్ రావడంతో ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నార్కోటిక్ పోలీసులు వచ్చేవరకు కూడా యజమాన్యానికి



తెలవకపోవడం విద్యార్థులు యూనివర్సిటీలో డ్రగ్స్ తీసుకుంటున్నా యజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఏబీవీపీ విద్యార్థులు ఆందోళనకు దిగారు మహేంద్ర యూనివర్సిటీని తెలంగాణ ప్రభుత్వంసీజ్చేయాలనియజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేస్తూ,యూనివర్సిటీ లో యథేచ్ఛగా డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నారని యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారుల తనిఖీల్లో యూనివర్సిటీ అలసత్వం బయటపడిందని, డ్రగ్స్ హబ్ గా మారిన టెక్ మహీంద్రా యూనివర్సిటీ అనివిద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న యూనివర్సిటీ లైసెన్స్ రద్దు చేయాలని వీసీ ని అరెస్ట్ చేసి,యూనివర్సిటీ ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థి సంఘ నాయకులు.. అనంతరం ఆందోళన చేస్తున్న విద్యార్థులను ,నాయకులను అదుపులోకి తీసుకుని దుండిగల్ పి.యస్ కు తరలించారు..

# క్యాన్సర్ నివారణకు ప్రారంభ దశలోనే చర్యలు అవసరం

- అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్), కూకట్ పల్లి శాఖ
- క్యాన్సర్పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇస్కాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 70 శాతం క్యాన్సర్ కేసులు నివారించవచ్చని వెల్లడి

**కూకట్పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28** : క్యాన్సర్ మహమ్మారిని నివారించేందుకు ప్రారంభ దశలోనే రోగులు సరైన చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యమని అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) హైదరాబాద్, కూకట్ పల్లి శాఖ తెలిపింది. ప్రజల్లో క్యాన్సర్పై అవగాహన పెంచేందుకు ఇస్కాన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇందూర్ జైన్ ఇంటర్నేషనల్స్, బన్సీలాల్ జైన్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 50 శాతం క్యాన్సర్ కేసులను పూర్తిగా నివారించవచ్చని, మరో 20 శాతం కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ




కార్యక్రమంలో జ్ఞానిస్, లలిత, మహానంద తదితరులు పాల్గొన్నారు. శరీరంలో క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందకుండా సరైన జీవనశైలి, ఆహారపు అలవాట్లను అనుసరించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలకు క్యాన్సర్ లక్షణాలు, కారణాలు, వ్యాధి నివారణ చర్యలపై పూర్తి వివరాలను అందించినట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. క్యాన్సర్ను నివారించడానికి, ప్రారంభ దశలోనే సరైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. మరింత సమాచారం కోసం వెబ్ సైట్ను సందర్శించవచ్చని ఇస్కాన్ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ కూకట్ పల్లి అధ్యక్షుడు శ్రీ మహషింగ్ దాస, ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు.

## మోడీ బిల్డర్స్ నూతన కార్యవర్గం

### సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ని 130 సుభాష్ నగర్ డివిజన్,మోడీ బిల్డర్ఎస్ఆర్ నాయక్ నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మోడీ బిల్డర్ ఎస్ ఆర్ నాయక్ నగర్ అపురూప కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనుంజయ్, సెక్రటరీ చందు, ట్రెజరర్ జెసి రెడ్డి, ఉపాధ్యక్షులు శైలజ, కాలనీ సభ్యులు సౌరబ్ సింగ్, మోహన్ జా, కులకర్ణి, ఉదయన్, ఉషాకళ్యాణి, జి. రాజు, వెంకట్, గణేష్, రషీదాతో పాటు తదితరులు పాల్గొన్నారు...

## వర్షాల వలన వాయిదా పడిన జేఎన్‌టీయూ హెచ్ పరీక్షలు

### 29, 30వ తేదీల్లో జరగాల్సిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటించనున్నట్టు వెల్లడి

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28 :** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో జేఎన్‌టీయూ హెచ్ నిర్వహించాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈనెల 29, 30వ తేదీల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వర్సిటీ వాయిదా వేసింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటించనున్నట్టు జేఎన్‌టీయూ హెచ్ పరీక్షల నియంత్రణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ ప్రాంగణంలో పరీక్షల షెడ్యూల్‌ను అనుసరించి ఏర్పాట్లు చేసిన విద్యార్థులకు, కళాశాలలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే వాయిదా ప్రకటన జారీ చేసినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, రవాణా సమస్యల దృష్ట్యా విద్యార్థుల భద్రత కోసం పరీక్షలు వాయిదా వేశామని వర్సిటీ స్పష్టం చేసింది. కొత్త తేదీలను సమయానుసారం తెలియజేస్తామని, విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శిస్తూ తాజా అప్‌డేట్స్ తెలుసుకోవాలని జేఎన్‌టీయూహెచ్ అధికారులు సూచించారు.

## రోడ్డు ప్రమాదం- ద్విచక్ర వాహనదారుడి మృతి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)**సూరారం నుంచి జీడిమెట్ల వెళ్తుండగా జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా వద్ద ఈసంఘటన జరిగింది .ఉదయం పాదచారులుపోలీసులకుసమాచారం ఇచ్చారు.కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న జీడిమెట్ల పోలీసులు.మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## జేఎన్‌టీయూ హెచ్‌లో మేధో సంపత్తి హక్కులపై వర్క్‌షాప్

■ **హాజరుకానున్న హెచ్ వైస్ ఛాన్సలర్ టి.కిషన్ రెడ్డి, రెక్టార్ కె.విజయ్ కుమార్ రెడ్డి, కె.వెంకటేశ్వర రావు**

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28 :** మేధో సంపత్తి హక్కులపై అవగాహన కల్పించేందుకు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఆగస్టు 30, 2025న ఉదయం 10.00 గంటలకు గోల్డెన్ జూబిలీ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. జేఎన్‌టీయూ హెచ్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన సాంకేతిక మండలి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ వర్క్‌షాప్‌ను జేఎన్‌టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ టి.కిషెన్ రెడ్డి, రెక్టర్ కె.విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర రావు ప్రారంభించనున్నారు. ఐక్యూఏసీ డైరెక్టర్ డా. ఎం.వి.ఎస్.ఎస్. గిరిధర్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.
ఈ కార్యక్రమానికి టి ఎస్ సి ఓ ఎస్ టి, ఐఐసిటి, ఐ సి ఏ ఆర్, ఐఐటిహెచ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి నిపుణులు వక్తలుగా హాజరై ప్రసంగించనున్నారు. వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యం మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యతను వివరించడమే. ఇది పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో, సృజనాత్మక రచనలను రక్షించడంలో ఐపీఆర్‌ల కీలక పాత్రను గురించి తెలియజేస్తుంది. ఈ కార్యక్రమం ముఖ్యంగా శాశ్వత బోధనా సిబ్బంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, గెస్ట్ ఫ్యాకల్టీ, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు, జూనియర్ అసిస్టెంట్లకు ఉద్దేశించబడింది. పేటెంట్లు, పారిశ్రామిక నమూనాలు, ట్రేడ్‌మార్కులు, భౌగోళిక సూచికలు, కాపీరైట్స్ వంటి మేధో సంపత్తి హక్కుల ప్రధాన అంశాలపై ఈ వర్క్‌షాప్‌లో సమగ్ర అవగాహన కల్పిస్తారు. సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆవిష్కరణలను రక్షించడంలో ఐపీఆర్‌ల ప్రాముఖ్యతను గురించి అందరికీ తెలియజేయాలని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## ఏ చిన్న సమస్య వచ్చినా స్పందించాలి: సీఎం రేవంత్







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 28 :**ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లాలో భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాలన యంత్రాంగం తీరు అభినందనీయం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ఆదేశించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి భారీ వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన సహాయక చర్యలను వివరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందన స్వీకరించిన ముఖ్యమంత్రివర్యులు స్వాగతం తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు. మెదక్ జిల్లాలో గురువారం సాయంత్రం ఒక గంట పాటు సాగినన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పర్యటన సాయంత్రం ఐదు 5.20 నిమిషాలకు మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అధికారులతో సమీక్షించిన అనంతరం ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి 6.20కు తిరుగు ప్రయాణమయ్యారు.భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం ఆస్తి నష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు.మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి లు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్నే చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. చివరగా ఫ్లడ్ ఎఫక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుతో పాటు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పూజలు నిర్వహించిన కేఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)**వినాయక చవితి సందర్భంగా,కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో, వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు , శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, పెద్దలు, కె.యం. ప్రతాప్ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్మాట్లాడుతూ, శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైఉండాలనివేడుకున్నానన్నారు,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకువినాయచవితిశుభాకాంక్షలనుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ విజయమ్మకు వైఎస్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం

### సెప్టెంబర్ 2న గాజులరామారంలో కార్యక్రమం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28:** దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 2న గాజులరామారంలోని మహదేవపురంలో వై.ఎస్. విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వై.ఎస్. విజయమ్మను పలువురు స్థానిక నేతలు, వై.ఎస్.ఆర్. అభిమానులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. వారిలో రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్, మల్లు సురేంద్రరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, వై. ఉత్తమ్‌రెడ్డి, రాయల్, అడ్వకేట్ ధనుంజయరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. వై.ఎస్. ప్రజల కోసం చేసిన సేవలను, కృషిని గుర్తు చేసుకునేలా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు స్థానికులు ఏర్పాట్లు చేస్తున్నారు. వై.ఎస్.ఆర్. వర్ధంతి సందర్భంగా నిర్వహించే ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.

## అల్వాల్ డివిజన్లో ముంపు ప్రాంతాలను పరిశీలించిన

### అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28 :** అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వాసవి నగర్‌లో పర్యటించారు. మౌలిక వసతులపై కాలనీవాసులతో కలిసి అడిగి తెలుసుకున్నారు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని పారు ఆమెకు తెలియపరిచారు. కార్పొరేటర్ వెంబడి జిహెచ్ఎంసి అధికారులు వరుణ్ దేవ్ జలమండలి శేఖర్ ఇమ్రాన్ కాలనీవాసులు ప్రసాద్ కృష్ణ యాదవ్ మురళి వేణు మాధవ్ విక్రం రాధిక శ్రీదేవి స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు లింగారెడ్డి యాదగిరి గౌడ్ అరుణ్ రహమత్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి,: యుఎస్ఎఫ్ఐ



**కుత్బుల్లాపూర్ -ఆగష్టు28: (నవభూమి ప్రతినిధి)**నీట మునిగిన ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలు నే పద్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేసి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా తగిన సహాయక చర్యలు చేపట్టాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అక్రమం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించి నివాసం ఆహారం తాగిన సౌకర్యాలు వారి కల్పించాలని ఏ విధంగా ప్రజలను పూర్తి స్థాయిలో అప్రమత్తం చేయాలని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ,మరియు ప్రైవేట్ కార్పొరేట్,పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని అన్నారు. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. యువత ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు ఇతర సంఘాలు ఈ సహాయక చర్యలలో భాగ్య సామ్యం అవ్వాలని అన్నారు.

# బషీర్ బాగ్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

■ **సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28: (నవభూమి ప్రతినిధి)**ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాలను అవలంబించోద్దని, కరెంటు చార్జీలను పెంచొద్దని రెండువేల సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతాంగం చేసిన మహత్తర పోరాటం వల్ల నేడు కరెంటు చార్జీలు ఇంకా సామాన్యులకు అందుబాటులో ఉండటానికి కారణమని దాంట్లో అమరులైనటువంటి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లా త్యాగం వృధా కాలేదని, వారిని స్మరించుకుంటూ నేడు జగద్గిరిగుట్ట అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు లేకపోవడం, కరెంటు చార్జీలు కూడా పెంచడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే నాడు కమ్యూనిస్టు పార్టీలు ఇచ్చిన పిలుపునిందుకొని చలో హైదరాబాద్ కి వేలాది మంది రైతులు రాగ దానిని తట్టుకోలేని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరసనకారులపై గుర్రాలతో తొక్కించి పోలీసులతో కాల్పులు జరిపించాడని ఆ కాల్పుల్లో మన ప్రాంతానికి చెందినటువంటి విష్ణువర్ధన్ రెడ్డి, బాలకృష్ణలు మరణించడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు వారి అమృత్వాన్ని గుర్తించి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రైతులకు అందుబాటులో ఉన్నది అని అంటే అది నాడు కమ్యూనిస్టు చేసిన పోరాటం వల్లేనని, కమ్యూనిస్టులు ఏం చేశారు అని అడిగే వాళ్లకు ఇదే ఒక సమాధానమని, అమరవీరులు చూపినటువంటి పోరాట స్ఫూర్తిని తీసుకొని రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,, సీనియర్ నాయకులు సి వెంకటేష్, కత్తుల దుర్గయ్య, ప్రజానాట్యమండలి బాబు, శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు డప్పు రామస్వామి, తొండ వెంకట్, సిపిఐ నాయకులు రాజు, చారి, ఇమామ్, మాముద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పోరాట అమరవీరుల బలిదానం వల్లే రైతులు, పేదలకు ఉచిత కరెంటు: సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్య





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28: (నవభూమి ప్రతినిధి)**సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ సభ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకువిద్యుత్పోరాట అమరవీరులువిష్ణువర్ధన్రెడ్డిరామకృష్ణబాలస్వామిల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం గారు మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు అమరుల్కై 25 సంవత్సరాలు కావస్తున్నది. ఆ ఉద్యమం ఫలితంగా దాదాపు 2 దశాబ్దాల పాటు విద్యుత్ చార్జీల పెంపుకు ఏ ప్రభుత్వంసాహసించలేదు. ఆరోజు వాళ్ళు చేసినప్రాణత్యాగంతోనే ఈరోజు రైతులు పేదలకు ఉచిత కరెంటు ఇస్తున్నారని విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం అంటే ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో పాలక ప్రభుత్వాలపై అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్. జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, లింగస్వామి మండల కమిటీ సభ్యులు అంజయ్య స్వాతి, తిమ్మప్ప, మధు ఖలీల్ చంద్రకాంత్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ఘాట్లను పరిశీలించిన కమిషనర్ సాబీర్ అలీ,బాచుపల్లి సిఐ సతీష్ కుమార్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28: (నవభూమి ప్రతినిధి)**నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో పవిత్ర గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన ఘట్స్ వద్ద నత్త నడిపిన జరుగుతున్న పనుల గురించి కమిషనర్ సాబీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ వెంటనే స్పందించి బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఆఫీసర్ సతీష్ కుమార్ మరియు గణేష్ ఉత్సవ సమితి తో కలిసి క్షేత్ర స్థాయిలో నిజాంపేటలోని శ్రీరాములకుంట, పాపయ్య కుంట మరియు బాచుపల్లి లోని పెద్ద చెరువు వద్ద జరుగుతున్న పనుల ఏర్పాటును పరిశీలించి పనులను తోడు తగత్తగా పూర్తి చేయాలని సంబంధిత ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అలాగే నిమజ్జనం సాఫీగా సాగడానికి గణేష్ ఉత్సవ సమితి మరియు హిందూ నాయకుల నుండి సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది .బాచుపల్లి క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడిందని వివిధ కాలనీల నుండి నిమజ్జనగాట్ల చేరుకునే దారిలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా నిమజ్జన సమయంలో ట్రాఫిక్ ను మళ్ళించడం వన్ వే ఏర్పాటు చేయడంతో పాటుగా వివిధ చెరువుల వద్ద క్రైన్సు చెత్తను వెంట వెంటనే తీసివేయాలని విన్నవించారు కార్యక్రమంనికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని చెప్పటం అయినది వాటికి కమిషనర్ అండ్ సిఐ సానుకూలంగా స్పందించి ఏర్పాట్లు పర్యవేక్షించినందుకు నిజాంపేట హిందూ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి నిజాంపేట్ కార్పొరేషన్ కన్వీనర్ మందపాటి శ్రీధర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు నరేంద్ర చౌదరి,బిక్షపతి యాదవ్,సుమన్ రావు, రవి యాదవ్, సచిన్,సంతోష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు

## కానాజిగూడ మరకత గణపతి దేవాలయంలో వినాయక నవరాత్రి పూజలు




**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28 :**మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం కాలాజిగూడ లో మరకత శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలు 27 ఆగస్టు 2025 నుండి 6 సెప్టెంబర్ 20 25 వరకు నిర్వహించబడుతున్నాయని భక్తులు పాల్గొని శ్రీవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని భక్తులను మోత్కూర్ సత్యనారాయణ కోరారు. ఆలయం వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు మోత్కూర్ సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ 11 రోజులు అభిషేక హవన మొదలగు పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి మరకత గణపతి లాకెట్ లక్ష్మీ గణపతి యంత్ర సహిత సిల్వర్ డాలర్ మహా ప్రసాదంగా ఇవ్వబడుతుందని తెలియపరిచారు. నవరాత్రి ఉత్సవాలలో వరసిద్ధి, మహాగణపతి ,వికట గణపతి లంబోదర, గజానన, ఏకదంతా, వక్రతుండా, విఘ్న రాజా, మరకత శ్రీ లక్ష్మీ గణపతి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆరంజ్యోతి, సిద్దు భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఘాట్లవద్ద అన్ని ఏర్పాట్లు చేయాలి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి-కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పెద్ద చెరువు నిమజ్జనఘాట్లునునిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ , బాచుపల్లి సిఐ సతీష్ తో కలిసి కుత్బుల్లాపూర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ అసెంబ్లీ కన్వీనర్ గిరి వర్ధన్ రెడ్డి కోకాన్వీనర్లు ఆకుల సతీష్ బాచుపల్లి కన్వీనర్ సుబ్బారావు , నిజాంపేట్ కన్వీనర్ రచ్చ చక్రధర్ , ప్రగతి నగర్ కన్వీనర్ అరుణ్ స్థానిక సమస్యలు చర్చిండం జరిగింది. బాచుపల్లి మెయిన్ రోడ్ నుండి చెరువు కి వెళ్లే దారిలో కల్వర్ట్ పని తొందరగా కంప్లీట్ చేయాలనీ తెలియచేయడం జరిగింది. నిమజ్జనం ప్రాంతం లో అడ్డంగా ఉన్న కేబుల్ వైర్ల ఎత్తు పెంచవని కోరడం జరిగింది. క్రేన్స్ ఏర్పాటు, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు.





# మేడ్చల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ





**మేడ్చల్, ఆగస్టు 28 : (నవభూమి ప్రతినిధి )**మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలకు పట్టాలు పంపిణీ చేశారు.మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ మీరు ఏ పార్టీ వారైనా పరవాలేదు,మీరు అర్హులైతే చాలు సంక్షేమ పథకాలు మీ ఇంటికి ముంగటికి వస్తాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి మొదటి విడతలో నిరుపేదలకు పార్టీలకు సంబంధం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణి చేయడం జరిగిందని రాని వారు ఎవ్వరు కూడా అధైర్య పడద్దని ,మూడో విడతలో అందరికి మళ్ళీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా వుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదోనికి సొంతింటి కలను నేర వేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ నైజం అన్నారు.ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో 75మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లబ్ది దారులకు ప్రొసీడింగ్స్ పంపిణి చేసామన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆర్ టి ఏ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ మున్సిపల్ మేడ్చల్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,రామన్న గారి మణికంఠ గౌడ్,బత్తుల శివ కుమార్ యాదవ్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,నడికొప్పు నాగరాజు ముదిరాజ్,బత్తుల మధుకర్ యాదవ్,పాలకుర్తి రాఘవేందర్ గౌడ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అదృశ్యం

■ **ఫోన్ స్విచ్చాఫ్.. ఆందోళనలో కుటుంబం**



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28** : నంద్యాల జిల్లా, పాములపాడు మండలం, యర్రగుడురు గ్రామానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హైదరాబాద్‌లో అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు, బంధువులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి గాలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యర్రగుడురు గ్రామానికి చెందిన దాసరి చిన్న రమణయ్య కుమారుడు దాసరి వెంకటేశ్వర్లు (28) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ, మూడో రోడ్డులోని శ్రేయస్ లగ్జరీ మెన్స్ పీజీలో నివాసముంటున్నాడు. మజీరా మేజిస్టిక్‌లో ఉన్న గ్లోబ్ లైన్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 24న రాత్రి 7:30 గంటల సమయంలో తన తండ్రి చిన్న రమణయ్యకు ఫోన్ చేసి, మంగళవారం రాత్రి బయల్దేరి ఇంటికి వస్తానని చెప్పాడు. అయితే, 25న రాత్రి 7:30 గంటల సమయంలో వెంకటేశ్వర్లు ఆఫీస్ హెచ్‌ఆర్ నుంచి చిన్న రమణయ్యకు ఫోన్ వచ్చింది. వెంకటేశ్వర్లు సోమవారం ఆఫీసుకు రాలేదని, అతని ఫోన్ స్విచ్చాఫ్ అయిందని తెలిపారు. వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చాడేమోనని ఆరా తీశారు. అయితే, వెంకటేశ్వర్లు ఇంటికి రాలేదని, అతని ఫోన్ సోమవారం నుంచి స్విచ్చాఫ్ అయ్యిందని చిన్న రమణయ్య చెప్పారు. దీంతో ఆందోళనకు గురైన ఆయన... హైదరాబాద్ వచ్చి కొడుకు స్నేహితులను, పీజీ నిర్వాహకులను వాకబు చేయగా ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాలపై ప్రాథమిక నివేదికను సమర్పించండి: సిఎస్ రామ కృష్ణారావు

■ **వివిధ శాఖల కార్యదర్శులతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 28** :రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ డిజిపి అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ -గ్రేషియా ను అందచేయాలని అన్నారు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

## గణనాధున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- 28:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గగాజులరామారం పరిధిలో స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరమ్ వారు ఏర్పాటు చేసిన గణేశుని వేడుకల్లో, కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారులి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, దిలీప్, రాహుల్, సాగర్, శివ రెడ్డి, తనూజ్, నితిన్, దుర్గ ప్రసాద్, జై రామ్ పాల్గొన్నారు


## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి):-**సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన: కాంగ్రెస్ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:(నవభూమి) గాజులు రామాపురం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయం మెయిన్ రోడ్ లోపాదచారులకుఇబ్బందిపడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి విన్నపించగా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు కొరకు రూ. 34 లక్షల రూపాయలు మంజూరు చేయించి . ఈరోజు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ విభాగం వర్కింగ్ చైర్మన్ అమీర్ అలీ, డివిజన్ ??అధ్యక్షులు ఎండి .లాయక్ , రియాజ్, అబ్దుల్ కలామ్, బాబుఖాన్, నూరోద్దీన్, మహమూద్, కాయమ్ అలీ, జలాల్, వాలి, యాదగిరి, అంజాద్, షఫీ, ముంతాజ్ మరియు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## కామారెడ్డి- నిజామాబాద్‌కు వెళ్లే ఎన్ హెచ్ 44 రోడ్డు మూసివేత

**మేడ్చల్- ఆగస్టు 28 :(నవభూమి ప్రతినిధి )**మేడ్చల్ మీదుగా కామారెడ్డి నిజామాబాద్ కు వెళ్ళు ఎన్ హెచ్ 44 రహదారిని మూసివేశారు. ఇటీవల కామారెడ్డిలో కూర్చున్న భారీ వర్షాల వల్ల రోడ్లపై భారీ ఎత్తున వరద నీరు చేరడంతో పాటు రహదారిదెబ్బతినడం వల్ల ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. మేడ్చల్ మీదుగా కామారెడ్డి నిజామాబాద్ కు వెళ్ళు రహదారిని మూసివేస్తున్నట్లు మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి కి వెళ్ళాలి అన్న కరీంనగర్ మార్గంలో వెళ్లాలని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ సూచించారు. వాహనదారులు సహకరించాలని కోరారు. ఈ మేరకు మేడ్చల్ చెక్పోస్ట్ వద్ద ఎన్ హెచ్ 44 రహదారిని మూసివేసినట్లు ట్రాఫిక్ పోలీసులు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.




## తెలంగాణలో రెండో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించిన అల్ట్రావయోలెట్






**ఖైరతాబాద్ ఆగస్టు 28 (నవభూమి ప్రతినిధి):-**ఇప్పుడిక అల్ట్రావయొలెట్ స్పేస్ స్టేషన్లలో ఎఫ్ 77 సూపర్‌స్ట్రీట్ మరియు ఎఫ్ 77 మాక్ 2 కూడా లభ్యం. అల్ట్రావయొలెట్ ఇప్పటికే హైదరాబాద్ మార్కెట్లో విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తుండగా, తాజాగా హైదరాబాద్ స్పేస్ స్టేషన్ తెలంగాణలో కంపెనీకి రెండో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా నిలుస్తుంది. అల్ట్రావయొలెట్‌కి దేశవ్యాప్తంగా ఇరవై నగరాల్లో కార్యకలాపాలు ఉన్నాయి. కస్టమర్లకు మరింత అందుబాటులో: ఇది కస్టమర్లకు లైఫ్‌సైకిల్‌వ్యాప్తంగా ప్రారంభం నుంచి చివరి వరకు అవసరమయ్యే అన్నింటినీ అందిస్తూ, ఔత్సాహికులకు ఓ విశిష్టమైన బ్రాండ్ అనుభూతిని కలిగిస్తుంది. వ్యక్తిగతీకరించిన టెస్ట్ రైడ్‌లు, సర్వీసులు: ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అనేది విక్రయాలకు తోడ్పడటంతో పాటు కస్టమర్లకు టెస్ట్ రైడ్ అవకాశాలు కూడా కల్పిస్తుంది. అలాగే సర్వీస్ అసిస్టెన్స్, స్పేర్స్ కోసం ప్రత్యేక సెంటర్కూడాఉంటుంది. ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో యూరప్‌వ్యాప్తంగా విజయవంతంగా ఉత్పత్తులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో అల్ట్రావయొలెట్ ఇటు భారతంలో కూడా కార్యకలాపాలను మరింతగా విస్తరించే దిశగా హైదరాబాద్‌లో అధునాతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఆవిష్కరించింది. భారతంలో అల్ట్రావయొలెట్ వృద్ధి ప్రస్థానంలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుంది. అలాగేదేశవ్యాప్తంగాపనితీరుఆధారిత,పర్యావరణహితమైన విద్యుత్ ద్విచక్ర వాహనాలను అందుబాటులోకి తేవడంపై కంపెనీకి గల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. సన్‌రైజ్ మోటోహైవ్ ( సన్రైజ్ మోటివ్ ఎల్ ఎల్ పి) డీలరు భాగస్వామ్యంతో కొత్తగా నెలకొల్పిన యూవీ స్పేస్ స్టేషన్ అనేది అల్ట్రావయొలెట్ యొక్క పర్ఫార్మెన్స్ మోటర్‌సైకిల్స్ - ఎఫ్ 77 మాక్2 మరియు ఎఫ్ 77 సూపర్‌స్ట్రీట్ గురించి తెలుసుకునేందుకు, అనుభూతి చెందేందుకు తోడ్పడుతుంది. యూవీ స్పేస్ స్టేషన్ 3 ఫెసిలిటీగా ఉంటుంది. టెస్ట్ రైడ్ అనుభూతితో మొదలుపెట్టి సేల్స్, సర్వీస్, చార్జింగ్ మౌలిక సదుపాయాలు, విస్తృతమైన మోటర్‌సైకిల్ యాక్సెసరీల శ్రేణి వరకు అన్నింటినీ ఒకే చోట అందించే విధంగా ఇది డిజైన్ చేయబడింది. ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో పర్ఫార్మెన్స్ మోటర్‌సైకిల్స్ అయిన ఎఫ్ 77 మాక్2 మరియు ఎఫ్77 సూపర్‌స్ట్రీట్ డిస్‌ప్లే చేయబడతాయి. 40.2 హెచ్ పి పవర్‌ట్రైన్ మరియు 100 ఎన్ ఎం టార్క్ దన్నుతో కేవలం 2.8 సెకన్లలోనే 0 నుంచి గంటకు 60 కి.మీ. వేగాన్ని అందుకునే అత్యంత సమర్థవంతమైన వాహనాలుగా ఇవి తీర్చిదిద్దబడ్డాయి. 10.3 కే డబ్లుఎహెచ్ బ్యాటరీ దన్నుతో ఒకసారి చార్జి చేస్తే 323 కి.మీ. ఐ డి సి రేంజినిస్తాయి. హైదరాబాద్‌లో మా రెండో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడమనేది కేవలం కార్యకలాపాల విస్తరణకే కాకుండా దేశంలోనే అత్యంత డైనమిక్ ఈవీ కమ్యూనిటీల్లో ఒకటైన ఇక్కడి వారి నుంచి మరిన్ని విషయాలు తెలుసుకుంటూ, వారితో పాటే ఎదిగేందుకు తోడ్పడనుంది. ఇక్కడి నగర వాసుల్లో పురోగామి ఆలోచనా విధానం, కొత్త ఆవిష్కరణలపై ఉత్సుకత గణనీయంగా కనిపిస్తుంది. పనితీరు, ఫ్యూచరిస్టిక్ డిజైన్, అధునాతన ఇంజినీరింగ్‌కి విలువనిచ్చే వారితో కలిసి పని చేయడానికి ఇక్కడ ఎంతో అనువైన వాతావరణం ఉంటుంది. పనితీరు, డిజైన్ సరిహద్దులను చెరిపివేస్తూ ముందుకు దూసుకెళ్తూనే కస్టమర్లలోనూ మాపై నమ్మకాన్ని మరింతగా పెంపొందించుకునే దిశగా ఈ సెంటర్ ప్రారంభించడం ఓ కీలక ముందడుగుగా నిలుస్తుంది” అని అల్ట్రావయొలెట్ సీటీవో సహ-వ్యవస్థాపకుడు నీరజ్ రాజ్‌మోహన్ (.నీరజ్ రాజ్మోహన్ ) తెలిపారు. కాలానుగుణంగా తమ ఉత్పత్తులను నిరంతరం సరికొత్తగా తీర్చిదిద్దుకుంటూ పరిమితుల హద్దులను చెరిపివేస్తూ, అల్ట్రావయొలెట్ ముందుకు సాగుతోంది. కొత్త ఆవిష్కరణలతో ఎలక్ట్రిక్ మొబిలిటీ పరిణామక్రమాన్ని పునర్నిర్వచిస్తూ, పనితీరును మరింతగా మెరుగుపర్చే “జెన్3 పవర్‌ట్రైన్ ఫర్మ్‌వేర్” మరియు ‘బాలిస్టిక్ం’ అనేవి గత ఎఫ్ 77లతో పాటు కొత్త కస్టమర్లకు కూడా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా అందుబాటులోకి తెచ్చింది. ఎఫ్ 77లు ఇప్పుడు మరింత వేగవంతమైన రెస్పాన్స్, యాక్సెలరేషన్, ఇనీషియల్ సర్జ్‌ను అందిస్తాయి. 2024లో తొలి దశలో ఎఫ్. 77లలో ట్రాక్షన్ కంట్రోల్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ (.యు వి డి ఎస్ సి ), 10 స్థాయుల రీజెనరేటివ్ బ్రేకింగ్, హిల్-హోల్డ్ అసిస్ట్, వయొలెట్ . ఏ ఇ లాంటి అనేక భద్రత ఫీచర్లపై ప్రధానంగా దృష్టి పెట్టబడింది. ఈ ఏడాది తొలినాళ్లలో అల్ట్రావయొలెట్ ప్రవేశపెట్టిన రెండు కొత్త ఉత్పత్తులకు కూడా విశేష స్పందన లభించింది.

ఆమ్నిసెన్స్ మిర్రర్స్‌తో పాటు సెగ్మెంట్‌లోనే తొలిసారిగా సమగ్ర రాడార్ మరియు డ్యాష్‌క్యామ్ కలిగి ఉండి, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన ఎలక్ట్రిక్ స్కూటర్ ‘టెసెరాక్ట్’ , ఉత్తేజభరితమైన రైడింగ్ అనుభూతిని కోరుకునే రైడర్ల డిమాండ్లను తీర్చే విధంగా, చాలా నిశితంగా తీర్చిదిద్దిన సంచలనాత్మక ఎలక్ట్రిక్ మోటర్‌సైకిల్ ‘షాక్‌వేవ్’ వీటిలో ఉన్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో యూవీ స్పేస్ స్టేషన్ సాయి నగర్ రోడ్, రాక్ టౌన్ రెసిడెంట్స్ కాలనీ, ఎల్‌బీ నగర్, హైదరాబాద్

## ప్రజారోగ్య సమస్యలపై స్పందించండి: దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 28 :**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభావిత జిల్లాల వైద్య శాఖ అధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో టెలిఫోన్లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో వర్షాలు అధికంగా కురుస్తున్న మెదక్ , కామారెడ్డి , సంగారెడ్డి , సిరిసిల్లా, సిద్దిపేట లతో పాటు ఇతర జిల్లాలలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అదికారులను అదేశించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలన్నారు . స్నేక్ బైట్ లు, సీజనల్ వ్యాధులు విస్తరించకుండా అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి అదేశించారు. వచ్చే రెండు, మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను అదేశించారు. డాక్టర్లు, నర్సింగ్ స్టాప్ , ఫార్మాసిస్ట్ లు, అసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి అదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో జన జీవనం అస్తవ్యస్తంగా మారిన నేథ్యంలో ప్రజలకు తక్షణ వైద్య సాయం అందించటం పై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు నిరంతరం జిల్లాల



వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను అదేశించారు. లోతట్టు ప్రాంతాలలో వర్ష ప్రభావానికి గురైన ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అంటు వ్యాధులు ప్రభలకుండా మెరుగైన పారిశుధ్య చర్యలు తీసుకోవటానికి పురపాలక, పంచాయితీ శాఖ ల అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. వైద్య , ఆరోగ్య శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ అదికారులను అదేశించారు. రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయితీ, డిజాస్టర్ మెనేజ్మెంట్ అధికారులతో సమన్వయం చేసుకోని అధిక వర్షా ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి అదేశించారు.

## వైఎస్ ఆర్ విగ్రహ ఆవిష్కరణకు వైఎస్ విజయమ్మకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్- ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)** పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. నదులకు సైతం నడకలు నేర్పి నేలలను సస్యశ్యామలం చేసిన. అపర భగీరథుడు. చిల్లులు పడిన ఎన్నో గుండెలను పూడ్చి ఆ ఇంటి దీపం ఆరిపోకుండా నిలిపిన ఆరోగ్య శ్రీ దాత. బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికి విద్యా దానం చేసిన విద్యాప్రదాత. ఆకలి పేదరికం అనే మహమ్మారని తన అభివృద్ధి వజ్రాయుధంతో. నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపి. రైతు మహిళా. విద్యార్థి కార్మిక కర్షక పక్షపాతిగా అన్ని వర్గాలకు ఏదో విధంగా సహాయ ఫలాలను అందించిన. మన దివంగత నేత ప్రియతమ నాయకుడు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి. సెప్టెంబర్. 2. వ తేదీన. గాజులరామారం. మహాదేవపురం చౌరస్తాలో. రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు. గౌరవనీయులైన. వైయస్ విజయమ్మని ఆహ్వానించిన. సాతాల గోపాల్. జగదీశ్వర్ రెడ్డి. మల్లు సురేందర్ రెడ్డి. వెంకటస్వామి రెడ్డి. ధనుంజయ రెడ్డి. రాయల్. వై ఉత్తమ్ రెడ్డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జనానికి వెన్నెల గడ్డి చెరువు వద్ద ఏర్పాటును పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ నర్సింహతో భారత్ సింహా రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ లో వెన్నా కొలను చెరువు వద్ద జిహెచ్ఎంసి అధికారులు ఏర్పాటు చేసిన గణేష్ నిమ్మజన ఏర్పాట్లను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సహాయక చర్యలు తీసుకోవాలని సంబంధిత జిహెచ్ఎంసిఅధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులుజోగినిరాజు, వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటిప్రతాప్,నల్లనాగులకృష్ణ,పెద్దింటి సాయిలు,బొక్క ప్రభాకర్రెడ్డి,సతీష్చక్రవర్తి,తిరుపతయ్య,అరవింద్,సతీష్,ఎశ్వంత్,రాజు,పాపయ్య దొర,శ్రీకాంత్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి,వెంకు,అంజయ్య,అర్జున్ ముదిరాజ్,శ్రావణ్బోస్,క్రాంతి,శ్రవణ్,మహేష్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.





## జై జై గణేశా.. జై జై గణేశా అంటూ
# దేశమంతా మహా గణపయ్యకు ఘనంగా పూజలు

**ఖైరతాబాద్ ఆగస్టు 28 (నవభూమి ప్రతినిధి)**వాడ వాడలో బొజ్జ గణనాధుని అనేక రూపాలు మహా విఘ్నేశ్వరున్ని ప్రతిమలు మండపాలు కొలువై ఉన్నాడు. భక్తుల అపార నమ్మకం, పెద్దహలకు మరియు చిన్నారుల ఆరాధ దైవం.. మాత శ్రీ శ్రీ శ్రీ పార్వతీ పరమేశ్వరులు తనయుడు ప్రదమగనాలలో శ్రీ గణ నాథునికి ఘనంగా పూజలు- పెన్సిల్ ఆర్టిస్ట్ పటాన్చెరు పట్టణంలోని గౌతంనగర్ కాలనీలోని వినాయక మండపని అత్యంత సుందరంగా, ఆధ్యాత్మికత వైపు చూపును బంధించేలా మరియు శ్రీ గణ నాథుని సంకిర్థలను, పెద్దలను కాకుండా చిన్నారులను ఆకర్షించే విధంగా వాడ వాడలో మండపాలలో నిర్వహిస్తున్నారు.అలాగే మన భారత దేశం మరియు సాంకృతి సంప్రదాయాలను ఆచరణలో ఉండే విధంగా మనల్ని చూసి ఇతర దేశాలు గౌరవించే విధంగా నుదిటి మీద కుంకుమ బొట్టు, వస్త్ర దర్ణలో కూడా ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నెల అలాగే పెద్దలను వేద పండితులను గౌరవాన్ని కపడే బాధ్యత మన అందరికీ ఉండాలి, హైదరాబాద్ కు చెందిన యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్, కార్తీక్ ముదిరాజ్ అన్నారు.శ్రీ గణపయ్య స్వామి నవరాత్రి ఉత్సవాలు మండపాల వద్ద శ్రీ విఘ్నేశ్వర స్వామికి పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరుల కుటుంబంతో సహా ప్రథమ పూజలు ఘనంగా నిర్వహించారు.

ప్రథమ పూజలలో ఆధ్యాత్మికత శోబా సంతరించుకుంది భక్తుల అందరు కలిసి స్వామివారిని మూర్తిని ప్రతిష్టించి ఏకదంతున్ని నామా జపంతో ఆర్తి, అభిషేకాలు అర్చనలు ధూపదీప నైవేద్యాలతో పూజించారు.



# అమ్మవారి ఆలయ దర్శనం చేసుకున్న వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్‌లు

- క్యాంపస్‌లో ఉత్సవాలు శాంతియుతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాలి
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డా. టీ. కిషన్‌కుమార్ రెడ్డి, డా. కే. వెంకటేశ్వరరావులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28:** జేఎన్‌టీయూ హెచ్ వైస్ చాన్సలర్ డా. టీ. కిషెన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కే. వెంకటేశ్వరరావు లు గురువారం విశ్వవిద్యాలయ ప్రధాన క్యాంపస్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం తో పాటు వినాయక మండపాలను సందర్శించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈ సందర్భంగా వారు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు అందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అలాగే క్యాంపస్‌లోని విద్యార్థి వసతిగృహాలు, సిబ్బంది నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు మమేకమై, వారి విద్య, భవిష్యత్తు విజయాల కోసం విఘ్నేశ్వరుడి ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో జరుగుతున్న ఉత్సవాలు శాంతియుతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు. అకాడమిక్ ప్రగతితో పాటు సాంప్రదాయ, సాంస్కృతిక విలువలను కాపాడుకోవడంలో ఇలాంటి వేడుకలు ఎంతో ఉపయోగకరమని వైస్‌చాన్సలర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఐక్యత, భక్తి, ఆధ్యాత్మికత పెంపొందించేందుకు ఈ ఉత్సవాలు ఉపకరిస్తాయని రిజిస్ట్రార్ అన్నారు.

# భూదేవి నగర్‌లో రైల్వే స్టేషన్ వెళ్లడానికి దారి ఏర్పాటు చేస్తాం

- మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 28:** వెంకటాపురం డివిజన్ లోని భూదేవి నగర్‌లో రైల్వే స్టేషన్‌కు పాదచారులు వెళ్లేందుకు నూతన గేటు ఏర్పాటుకు రైల్వే అధికారులు మరియు విద్యుత్ అధికారులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవి నగర్ రైల్వే స్టేషన్ దక్షిణ భాగం గుండా కు సరళంగా వెళ్లేందుకు దారి కల్పించాలని కోరుతూ స్థానిక భూదేవి నగర్ కానాజిగూడ అంబేద్కర్ నగర్ ఇందిరానగర్ పరిసర కాలనీవాసులు చేసిన విన్నపంపై, రైల్వే అధికారులు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. స్థానిక ప్రజలు రైల్వే స్టేషన్ వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ దారి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకుని దారి ఏర్పాటుకు సహకరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందుకు గాను అధికారులు సానుకూలం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు చర్యలను హర్షించి, రైల్వే మరియు విద్యుత్ శాఖల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ప్రాంజల్ కేసరి , బ్రహ్మానందం, అన్వర్ అహ్మద్, విద్యుత్ శాఖ అధికారులు డి.ఈ సుబ్బారెడ్డి, ఎ.డి.ఈ. రామాచారి . బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, విజయ్ శేఖర్,మోసిన్, సురేష్, శ్రీనివాసులు,జమధర్ ముత్యాలు, జనార్ధన్ , అరవింద్ మరియు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల పత్రాలను పంపిణీ చేసిన మంత్రి



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 28 :** సమాచార పౌర సంబంధాల శాఖలో కారుణ్య నియామకాల క్రింద ఇద్దరికీ జూనియర్ అసిస్టెంట్‌గా నియమక పత్రాలను రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందచేశారు. టి.రోహన్ కుమార్‌కు , డిప్యూటీ ఈఐఈ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పోస్టింగ్ ఇచ్చారు. అదే విధంగా కుమారి ఎస్.ప్రియాంకకు ఆర్జెడి మల్టీ జోన్-2 లో జూనియర్



అసిస్టెంట్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ రోజు సచివాలయంలో కారుణ్య నియామకాల పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్.ప్రియాంక పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై భారీగా గుంతలు

### కాంక్రీట్‌తో పూడ్చిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి ఆగస్టు 28:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ముంబాయి జాతీయ రహదారి 65పై భారీగా గుంతలు ఏర్పడ్డాయి. మదీనగూడ వద్ద ప్రణామ్ ఆసుపత్రి ఎదుట వరద నీటి ప్రవాహంతో ప్రధాన రహదారి దెబ్బతినడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ ఏర్పడడంతో సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ టోయింగ్ డ్యూటీ సిబ్బందితో కలిసి గుంతలను కాంక్రీట్‌తో తాత్కాలికంగా పూడ్చి రహదారిపై రాకపోకలకు అంతరాయం లేకుండా చక్కదిద్దారు. వాహనదారుల ఇబ్బందులను గమనించి గుంతలు పూడ్చిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులను స్థానికులు, వాహనదారులు అభినందించారు.

## ఖైరతాబాద్ గణనాథుని దర్శించుకున్న గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28:** (నవభూమి ప్రతినిధి)ఖైరతాబాద్ గణనాథుడిని దర్శించడం మహా భాగ్యంగా భావిస్తున్నామని సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆయన, మెడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు శివశంకర్ గారితో కలిసి ఖైరతాబాద్ గణనాథుని దర్శించుకున్నారుఈ సందర్భంగా గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజకుమార్ ముదిరాజ్ గారికి, ఉత్సవ కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 69 అడుగుల ఎత్తులో ఖైరతాబాద్ గణనాథుడిని ప్రతిష్టించి పూజించడం ఒక శుభ పరిణామం అని, అట్టి గణనాథుని దర్శించుకోవడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నాం" అని అన్నారు.

## వరసిద్ధి వినాయకున్ని దర్శించుకొని ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28:** (నవభూమి ప్రతినిధి)రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం కమ్యూనిటీ హాల్ లో వినాయక పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరితో పాటు, నాయకులు పాల్గొన్నారు..

## అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28:** (నవభూమి ప్రతినిధి) దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహదూర్ పల్లి, గాగ్లిల్లాపూర్, మల్లంపేట్ లో దుండిగల్ మున్సిపల్ టౌన్ ఫాలింగ్ అధికారుల ఆద్వర్యం లో సిబ్బంది అనుమతులు లేని బహుళ్ళస్తుల భవనాలను తుతుమంత్రగా కూల్చివేయగా, మ్యాకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ ప్రక్కన అనుమతులు లేకుండా బహుళ్ళస్తుల భావనాన్ని వదిలేయడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## బౌరంపేట్ చెరువు దగ్గర కట్టమైసమ్మ ముందు పర్మినెంట్ బారికేడ్లు ఏర్పాట్లు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28:** (నవభూమి ప్రతినిధి)మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు వచ్చిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మేడ్చల్ జిల్లా కన్వినర్ గిరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కన్వినర్ ఆకుల సతీష్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి వారి ఆదేశాల మేరకు వెంటనే స్పందించి భక్తుల భద్రత కోసం భారీ కేడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కట్టమైసమ్మ ఆలయ ధర్మ కర్త బాల్ రెడ్డి రవికాంత్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు వెంటనే స్పందించి బారీ కేడ్స్ సహకరించిన పెద్దలకు ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు

## గణనాధున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్

**మేడ్చల్ - ఆగష్టు 28:** (నవభూమి ప్రతినిధి)వినాయక నవరాత్రి ఉత్సవాల్లో బాగా ఈరోజు మేడ్చల్ పట్టణంలో లక్కీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గత24సంవత్సరాలుగానిర్వహించబడుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్ ఆర్టిఏ జిల్లా సభ్యులు జైపాల్ రెడ్డి మాజీ మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు జాకెట్ దేవా, చాపరాజు ఇతర మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

### జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త



**మేడ్చల్,- (నవభూమి బ్యూరో):** -ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతి ని పుర స్కరించుకుని గురు వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సముదాయం లోని ఉద్యోగులకు వాలీబాల్, రన్నింగ్, చెస్, టగ్ అఫ్ వార్, క్రికెట్, మ్యూజికల్ చైర్, క్యారం బోర్డు వంటి క్రీడా పోటీల ను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆధ్వర్యంలో జిల్లా యూత్ అడ్వాన్స్మెంట్ స్పోర్ట్స్ వారు ఈ పోటీలను నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్రాధికాగుప్తామాట్లాడుతూఉద్యోగులకు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు క్రీడా స్ఫూర్తిని ఉద్యోగంలో కూడా పాటిస్తేమెరుగైనసేవలు అందించగలరని తెలిపినారు.అనంతరం,గెలుపొందిన వారికి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, స్పోర్ట్స్ అధికారి జి.వి. గోపాల్ రావు, ఎ ఓ ఎల్ రామ్మోహన్ రావు కలెక్టరేట్ ప్రాంగణంలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పాలన్నీ జంగయ్య యాదవ్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28:** (నవభూమి ప్రతినిధి)ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ విగ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి జ్ డీసీసీ కార్యదర్శి ఉలి ఆంజనేయులు యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్ , నాయకులు వేముల పరమేష్ గౌడ్ , అబ్బసాని పొన్నయ్య యాదవ్, రాజబోయిన రాజు యాదవ్ , సల్మాన్ రాజు , వినాయక నిర్వహకులు శ్రీనివాస్, ఉద్దేమరి రజినేష్ నేత ప్రవీణ్ ముదిరాజ్ , గోపి ముదిరాజ్ అబ్బసాని బాను యాదవ్ విజయ్ , నరేష్ , శ్రీకాంత్ ,సురేష్ , భాస్కర్ , లక్షణ్ నిఖిల్ సురేష్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు....

## మల్లంపేట్ కృత్వా చెరువులోకి వచ్చే కట్టుకాల్వ మూసివేత- ట్యాంకర్లతో మంచి నీటి వ్యాపారం

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 28:** (నవభూమి ప్రతినిధి)మల్లంపేట కత్వ చెరువులోకి నీరు వచ్చే కట్టుకాలను మూసేసి అడ్డుగా కవర్లేసి ట్యాంకులు ఏర్పరచుకొని నీటిని అక్కడనుండి ట్యాంకర్ల ద్వారా అక్రమంగా అమ్ముకుంటున్నాలనీ స్థానిక నాయకులు విమర్శించారు.. దీనిపై తగిన చర్య తీసుకొని కట్టు కాలువ పునర్నిర్మానం చేపట్టడానికి చొరవ తీసుకోవాలనిస్దానిక నాయకులు అధికారులను కోరారు.

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాం శేఖర్

**ఎల్బీనగర్-నవభూమి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌కు చెందిన ఇబ్రాం శేఖర్‌ను బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్ష పదవి వరించింది. దాదాపు 15 సంవత్సరాలుగా ఆయన బీఎస్పీలో అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలను బహుజనుల్లోకి తీసుకెళ్తూ గుర్తింపు పొందారు.